ఆది పరాశక్తి ప్రత్యంగిరా పరమేశ్వరి

- రాష్ట్రంలోనే మొదటి ఆలయంగా ప్రసిద్ధి
- నేటి నుంచి 8 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మోత్సవ సంబురాలకు సర్వం సిద్ధం

దిల్‌సుఖ్‌నగర్: తన భక్తుల శత్రువు ఎలాంటి వారైనా.. వారు ఎంతటి ప్రయోగం చేసినా దానిని నివారిస్తూ... శత్రువుపైకే తిరిగి ప్రయోగించి వారిని అంతం చేసి కాపాడే దేవతగా ఆదిపరాశక్తి శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవి ప్రసిద్ధికెక్కింది. ప్రత్యంగిరా సాధన అత్యంత ప్రాచీనమైనవి, అదర్వణ వేదంలో ఈ మంత్ర దేవతకు తేజస్సు మాత్రమే ఆకృతిగా విద్యున్నమైన ముక్తిగా చెప్పబడిందని ఆలయ చరిత్ర చెబుతోంది. గడచిన నాలుగున్నర దశాబ్దాలుగా పరిశోధనలు చేసి తెలుగు రాష్ట్రాల్లోనే మొట్టమొదటిసారిగా మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణాపురంలో కుర్తాళం శ్రీ సిద్దేశ్వరపీఠాధిపతులు సిద్దేశ్వర భారతి స్వామిజీ ప్రత్యంగిరా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. మానస సరోవరం వద్ద కైలాస పర్వతాన శ్రీ ప్రత్యంగిరా దేవి స్వయంభుగా వెలిసింది. తమిళనాడులో ఉన్న కుంభకోణం దగ్గర అయ్యావరే అడవిలో కూడా ఈ దేవత వెలిసింది. 45 సంవత్సరాలు ఆలయంలో వందలాది ప్రత్యంగిరా హోమాలను నిర్వహించారు.

పటిష్ట ఏర్పాట్లు చేశాం



ప్రత్యంగిరా అమ్మవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పెద్ద ఎత్తున తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేశాము. అన్ని వసతులు కల్పించాము. రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

– మునిపల్లె శ్రీనివాస్, ఆలయ సెక్రటరీ

హోమం ప్రత్యేకత...

- భక్తుల సమస్త కోరికలు తీర్చే మహాశక్తిగా ప్రత్యంగిరా అమ్మవారికి నిత్యం ప్రత్యేక హోమాన్ని నిర్వహిస్తారు. హోమంలో ఎండు మిరపకాయలు, తానికాయలు, ఉత్తరేణి సమిధలు, తెల్ల ఆవాలు, నల్ల ఉప్పు, మిరియాలు, వేప, మునగ, ఉడుగు, శొంఠి సమిధలుగా ఉపయోగిస్తారు. ప్రతి అమావాస్యకు ప్రత్యేక అభిషేకాలు, హోమాలను నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ.



ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారు

దేశం నలుమూలల నుంచి భక్తులు...

- దేశంలోనే వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేస్తారు. వారిలో చాలామటుకు హోమాలు నిర్వహిస్తూ మొక్కులు తీర్చుకుంటారు. వీఐపీలు సైతం వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మవారికి భక్తితో పూజిస్తే వారిని అన్ని విధాలా అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసం.

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- ప్రత్యంగిరా పరమేశ్వరి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి బుధవారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను పటిష్టంగా చేశామని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజూ ఉదయం అమ్మవారికి విశిష్ఠ అభిషేకాలు, సామూహిక కుంకుమార్చన, యాగ మండప దేవత హోమాలను నిర్వహిస్తారు. ఈ నెల 8వ తేదీన అమ్మవారికి అన్నాభిషేకం, పల్లకి సేవ నిర్వహిస్తారు.



ప్రత్యంగిరా ఆలయ ముఖద్వారం



బ్రహ్మోత్సవాలకు ముస్తాబు చేసిన ఆలయం



ఆలయం వెలుపల ఉన్న రాధాకృష్ణుల విగ్రహం

క్లుప్తంగా

బీజేపీలో చేరికలు



యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీరాములు యాదవ్

మహేశ్వరం: జల్‌పల్లి మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగుర వేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. 17వ వార్డు కౌన్సిలర్ ఎనగండ్ల ప్రశాంతి శ్రీధర్ గౌడ్ నేతృత్వంలో యువకులు ఆదివారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... హైదరాబాద్ మహా నగరాన్ని ఆనుకొని ఉన్న జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మనోజ్‌కుమార్, గౌరిగె మల్లేష్, హరికృష్ణ, సుమిత్, శ్రవణ్, రాజేందర్, బాలకృష్ణ, కృష్ణ, సుధాకర్, నాగరాజు, గణేష్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'అంకుర్-2023'



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని శ్లోక స్కూల్ వార్షికోత్సవ వేడుకలను అంకుర్ – 2023 పేరిట శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు పల్లోరి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ దీప, డైరెక్టర్ అశోక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఆపదలో అండగా ఉంటాం



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహేశ్వరం: ఆపదలో ఉన్నవారికి తనవంతుగా సహాయం అందించి అండగా ఉంటానని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పార్టీ నియోజకవర్గ నాయకుడు చిగురింత నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గొల్లూరు గ్రామానికి చెందిన అర్ల దేవేందర్ యాదవ్ గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక సేవే లక్ష్యంగా తాను నిరంతరం పని చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో గొల్లూరు మాజీ సర్పంచ్ హరినాథ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లూరు రాజు, గొల్లూరు గ్రామ అధ్యక్షుడు పెండ్యాల బాల్‌రాజ్, పార్టీ సీనియర్ నాయకులు మంద రాజు, మంత్రి బాల్‌రాజ్, చంద్రమోహన్, ఇమ్మడి ప్రవీణ్, జైపాల్ యాదవ్, సతీష్ గౌడ్, నర్సింహ, శివ యాదవ్, రాఘవేందర్, సత్తయ్య, సుధాకర్, విఘ్నేష్ గౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.

మా మధ్య చిచ్చుపెడితే సహించం



బడంగ్‌పేట్: మా మధ్య చిచ్చు పెడితే సహించేది లేదని మంత్రి సబితారెడ్డిపై కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహోన్నత వ్యక్తి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని కోల్పోయిన తరువాత ఆ స్థానం మీకు ఇచ్చి గెలిపిస్తే స్వార్థం కోసం పార్టీ మారి మా ప్రాంత కాంగ్రెస్ నాయకుల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని హితవు పలికారు. బడంగ్‌పేట పరిధిలోని మల్లాపూర్‌కు చెందిన పలువురు ఆదివారం నర్సింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హస్తం గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి రెండు సార్లు మంత్రిని చేసిన పార్టీనే మరచిపోయావా అని సబితారెడ్డిని ప్రశ్నించారు. ఇంద్రారెడ్డి మరణం తర్వాత రాజకీయ భిక్ష పెట్టిన వైఎస్ఆర్‌ను ఎందుకు గుర్తు చేసుకోవడం లేదని నిలదీశారు. మేయర్ పారిజాతతో రాజీనామా చేయించి తిరిగి గెలిపిస్తామని సవాల్ విసిరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, బండారి మనోహర్, రాళ్లగూడెం సంతోషి, పి.సుదర్శన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పెద్దబావి వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, ఆర్ శ్రీనివాస్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అమృతనాయుడు, గట్టు బాలకృష్ణ పాల్గొన్నారు.

వైద్య శిబిరాల నిర్వహణ భేష్

చంపాపేట: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్-2 కాలనీ సంక్షేమ సంఘ భవనంలో భృంగి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్య నిపుణులు 300 మందిని పరీక్షించి ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు శివకుమార్, మోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ముదుపు సందీప్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఆస్పత్రి చైర్మన్ శిరీష్ కుమార్ పాల్గొన్నారు.

వేడుకగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలు చేస్తున్న భాగ్యలక్ష్మి

మలక్‌పేట: మూసారంబాగ్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలోని శ్రీ కంచి కామకోటి పీఠం, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని తద్వారా మానసిక ప్రశాంత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉన్నవ పూర్ణ చందర్‌రావు, వీవీఎస్ హరీష్, వైస్ చైర్మన్ విశ్వేశ్వర్‌రావు, కార్యదర్శి కుమార్, విజయ్, కృష్ణారావు, బీజేపీ నాయకులు ఉదయ్, దినేష్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తదితరులు

నాగోలు: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్లే అని ఆయన పేర్కొన్నారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ కమర్షియల్ టాక్స్‌కాలనీ నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్ని దానాలతో రక్తదానం మహాదానం అని అత్యవసర, ప్రమాదకర పరిస్థితుల్లో కర్తం అవసరమైన వారికి విలువైన రక్తం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. మంచి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు నందికొండ గీతారెడ్డి, లయన్ విజయరంగ, డాక్టర్ మార్కండేయులు, ఎలిమినేటి జంగారెడ్డి, రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెద్దిశంకర్, శివుడు, ప్రకాష్, వెంకటేష్, శివ, శ్రీకాంత్, బీజేపీ నాయకులు సుందర్ నారాయణ, కొత్త తిరుమల్, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఎండ్ పార్కు కాలనీ నూతన కార్యవర్గం



కార్యవర్గ సభ్యులు

మన్సూరాబాద్: నాగోలు డివిజన్‌లోని సౌత్ ఎండ్ పార్కు కాలనీ సర్వసభ్య సమావేశం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండడి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సీఎస్ఆర్ ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా పీటీ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా దినేష్‌గౌడ్, కోశాధికారిగా వై.ఎస్.ఎన్.మూర్తి, సహాయ కోశాధికారిగా ఏసురత్నం, మహిళా కార్యవర్గ సభ్యులుగా ప్రమీల, భారతీలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా జగన్‌మోహన్‌రావు, రమేష్, విజయరాములు, శ్రీరామ్, మధుసూదన్, వీరరాజు, రవీందర్, మురళి, అరవింద్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన మణి, శ్రీరామ్ తెలిపారు.

ఎల్‌బీనగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సాగర్‌రోడ్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: రోడ్డుకు ఇరువైపులా చెట్లను పెంచడంతో పాటు డివైడర్ల మధ్య పచ్చదనాన్ని పెంపొందించి సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు ఎప్పటికప్పుడు సుందరీకరణ పనులను పరిశీలించాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాగర్‌రింగ్ రోడ్డు నుంచి ఇబ్రహీంపట్నం వెళ్లే డివైడర్ మధ్యలో ఉన్న చెట్ల సుందరీకరణ పనులను ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ పంకజతో కలిసి సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు రోడ్లు శుభ్రంగా ఉండి కనువిందు చేసేలా తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ అశోక్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రసాదరావు, హార్టికల్చర్ అధికారి రాజ్‌కుమార్, ఎల్‌బీనగర్ సర్కిల్ డీసీ సురేందర్‌రెడ్డి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

హిందువులంతా ఏకం కావాలి

హుడాకాంప్లెక్స్: హిందూ దేవుళ్లను కించపరచకుండా ప్రభుత్వం చట్టాలను రూపొందించాలని అయ్యప్ప జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నాయిని బుచ్చిరెడ్డి గురుస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తపేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన హిందూ ధర్మ రక్షకుల ఆత్మీయ సమావేశానికి కుల సంఘాల ప్రతినిధులు, ధర్మసంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. హిందూ దేవుళ్లు, అయ్యప్ప స్వామి, హిందూ ధర్మంపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేసినా ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కులాల మధ్య కుంపటి పెడుతూ హిందూ దేవుళ్లను దూషించకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో బాలకృష్ణ, రాధాకృష్ణ, ప్రేంగాంధీ, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



మండలంలోని గుర్రంగూడ వీఎంఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన ఎస్‌టీయూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యాసాని కరుణాకర్‌రెడ్డి కుమారుడు జైదీప్‌రెడ్డి వివాహ వేడుకకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠరెడ్డి, లక్ష్మణ్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా కార్యదర్శి ఈటీ నర్సింహ్మా, ప్రజానాట్య మండలి పల్లె నర్సింహ్మలు పాల్గొన్నారు. – హుడాకాంప్లెక్స్

కాలనీ నిధులతో పరిసరాల పరిశుభ్రత

మన్సూరాబాద్: కాలనీ సంక్షేమ సంఘం నిధులతో కాలనీలో పేరుకుపోయిన చెత్తచెదారం, ఖాళీ ప్లాట్లలో పెరిగిన పిచ్చిమొక్కలు, రోడ్లను ఆదివారం జేసీబీతో పరిశుభ్రం చేయించామని కొలను శివారెడ్డికాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొలను నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీహెచ్ఎంసీకి శివారు కాలనీ కావడంతో అధికారులు కాలనీపై నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. శానిటేషన్ స్వీపర్లు వారానికి ఒక్క రోజు కూడా కాలనీ రోడ్లను శుభ్రం చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మదర్‌డైరీ ఫారెస్టు పక్కనే ఉండటంతో పాములు, దోమలు విపరీతంగా ఉన్నాయన్నారు. దోమల నివారణకు పిచ్‌కారి చేయటానికి సిబ్బంది రావటంలేదు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జన్నెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, యశ్వంత్‌కుమార్, సురేందర్‌రెడ్డి, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకే ప్రజాదరణ



ర్యాలీలో పాల్గొన్న మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు

హస్తినాపురం: పేదప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని... కాంగ్రెస్ పాలనలో ఇది రుజువైన నేపథ్యంలో ప్రజాదరణ కాంగ్రెస్ పార్టీకే ఉందని ఆ పార్టీ ఎల్‌బీనగర్ ఇంచార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. హస్తినాపురంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో హాత్ జోడో యాత్రలో భాగంగా కొవ్వొత్తులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నేతలు జితేందర్, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, సదాశివుడు, సత్యనారాయణ, శ్రీపాల్‌రెడ్డి, చరణ్‌రెడ్డి, మెరుగు రమేశ్, మక్బూల్‌బాయ్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా భ్రమరాంబామల్లికార్జునుల కల్యాణం



స్వామివార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ అల్కాపురిలోని శ్రీ భ్రమరాంబామల్లికార్జున స్వామి, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ సప్తదశ ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం దుర్గాహోమం, నవగ్రహ హోమం, ఆలయ దేవతా హోమాలు, మహా పూర్ణాహుతి, శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... లోక కల్యాణార్థం, దేశంలోని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని భ్రమరాంబా మల్లికార్జునుల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం నారాయణ సేవ, మహాప్రసాద వితరణ నిర్వహించారు. శ్రీ శృంగేరి శంకరమఠం బ్రాంచ్‌హెడ్ శ్రీనివాస్, నిర్వాహకులు వి.ఆర్.గౌరి శంకర్, విశ్వనాథ శోభనాద్రి, యడవల్లి సూర్యనారాయణరావు, గౌరీభాస్కర్, ముదికొండ శంకరశర్మ, సూరి వ్యాస్‌కుమార్, నరసింహమూర్తి, సుధాకర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఏయూ కాలనీ అధ్యక్షుడిగా విజయ్‌భాస్కర్‌రెడ్డి

సైదాబాద్: సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఏపీఏయూ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా మడిగెల విజయ్‌భాస్కర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో కాలనీవాసులు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం ఉపాధ్యక్షుడిగా రమేష్‌రాజు, కార్యదర్శిగా వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా శ్యాం ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా తులసీ కృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు విజయ్‌భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... ఏపీఏయూ కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నూతన కార్యవర్గం పదవీకాలం రెండు సంవత్సరాలు ఉంటుందని ఆయన తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న ఏపీఏయూ కాలనీవాసులు

అనాథ ఆశ్రమంలో అన్నదానం



బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ మాతృదేవోభవ అనాథ, మానసిక దివ్యాంగులకు విశేష అన్నదానం నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బడంగ్‌పేట వాసి లిక్కి కృష్ణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అనాథలకు అన్నదానం చేశారు. 5 కింటళ్ల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలకు అండగా ఉంటామన్నారు.

11న మెగా జాబ్‌మేళా.. సద్వినియోగం చేసుకోవాలి



కర్మన్‌ఘాట్‌లో జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



వనస్థలిపురంలో బీఆర్ఎస్ నాయకులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సుజాతానాయక్

చంపాపేట: సరూర్‌నగర్ స్టేడియంలో 152 కంపెనీలతో ఈ నెల 11న మెగా జాబ్ మేళాను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్న ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కృషి హర్షణీయమని రాష్ట్ర మనుమయ సంఘ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి అన్నారు. ఆదివారం చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై బీఆర్ఎస్ నాయకులు గజ్జెల మధుసూదన్‌రెడ్డితో కలసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్స్: 72860 08234, 95054 37112, 82477 68371లలో సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండా యాదగిరి, గోపాల్ ముదిరాజ్, మల్లేష్‌గౌడ్, పెంటయ్యగౌడ్, నందు, శ్రీనివాస్, రమాదేవి, అనసూయ, శివ, జగదీష్, సతీష్, టిల్లు, చందుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురంలో...

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11న సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ కోరారు. ఆదివారం వనస్థలిపురంలో జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త ఆయా సంఘాల వాట్సాప్ గ్రూపులలో జాబ్ మేళా వివరాలను పొందుపరిచి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని కోరారు. పార్టీ నాయకులు లగ్గోని శ్రీధర్‌గౌడ్, మధుగౌడ్, సంజయ్‌కుమార్, వేములయ్యగౌడ్, నర్సింహారావు, రాజు నాయీ, ఆనంద్‌రాజ్, ఇలియాజ్, వాజీద్ హుస్సేన్, విజయ్‌కుమార్, అబ్దుల్, రవి, మోహన్, కృష్ణ, ధీరజ్, నరేందర్, క్రాంతి, శ్రవణ్, సుదీప్ పాల్గొన్నారు.

హస్తినాపురంలో...

హస్తినాపురం: నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. హస్తినాపురంలోని ఇంద్రప్రస్థకాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ నెల 11న సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న మెగాజాబ్ మేళా పోస్టర్‌ను మాజీ కార్పొరేటర్ పద్మానాయక్‌తో కలిసి కార్పొరేటర్ సుజాతానాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో భిక్షపతి చారి, ఆదిలక్ష్మీ, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.